# 6.03 నోటి పుండు (Oral Lesions)

పట్టణములోని పాఠశాలలో సుసన్న గురువుగా పని చేస్తుండేవారు. తన భర్త గవర్నమెంటు ఉన్నత అధికారి తను తరచు ప్రయాణం చేస్తుండేవాడు, వారికి వివాహమై 3 సం॥ అయింది. వారిద్దరు ఆరోగ్యవంతులు, త్వరగా ఒక బిడ్డను కలిగి ఉండాలను కొనుచున్నారు.

ఒక రోజు సుసన్నకు గొంతు రాసినట్లుగా అనిపించింది, అందువలన కొన్నిరోజులపాటు నోరు శుభ్రపరిచే నీరు వాడింది, కాని గొంతు మాత్రం సరిగా లేదు. తనకు గొంతు రాయడం మాత్రమేకాదు తన గొంతు లోపలి బాగాన గాయం గ్రహించింది. తను అద్దంలో చూడగా తన గొంతులో ఒక పెద్ద గాయామొకటి కనిపించింది.

పాఠశాలలో ఒక నర్సు ఉంది, క్లాస్ అయిపోయిన తరువాత మధ్యహ్నం సుసన్న తన నోరు ఒక సారి చూడమని అడిగింది.

గత వారం నుంచి నా గొంతు పైబాగాన ముఖ్యమైన ప్రదేశంలో గాయం కలిగియున్నాను, వారం నుంచి తగ్గలేదు అని సుసన్న నర్సుతో చెప్పింది.

నర్సు లైటు వేసి నోటిలో చూడగా సుసన్న నోటి కుడి ప్రక్కన ఒక పెద్ద, ఎర్రని గాయంలా కనిపించింది. మెత్తని గుడ్డతో దానిని తాకగా కొంచం బాధగా అనిపించింది.

సుసన్నా ఇది బహుశా వేడి వలన కలిగిన గాయంలా ఉంది. నోటిలో గాయం కావడానికి ఇది సాదారణమైన కారణం. నీవు వేడి టీ, కాఫీలేమన్నా త్రాగుతావా? గత వారంలో వేడి పదార్థాలేమన్నా త్రాగినట్టు నీకు గుర్తుందా? బహుశా అదే కారణమై వుండవచ్చు.

అప్పుడు సుసన్న చెప్పింది అవును వేడి టీ త్రాగాను కాని కాలినట్టు గమనించలేదు. ఆమె వేడి వస్తువులు తింటు వేడి పానియాలు త్రాగుతుండడం వలన నర్సు చెప్పింది వాస్తవం అని గమనించింది.

నర్సు సుసన్నతో ఇంటి వద్ద కొన్ని ఉప్పు వేడి నీల్లతో కొన్ని సార్లు పుక్కిలించు అని చెప్పింది. ఎర్రని గాయం తగ్గిందో లేదో తెలుసుకోవడానికి వారం తరువాత కనిపించమని చెప్పింది.

సుసన్న నుర్సు సెల్పులో బైబిల్ ఉండడం గమనించింది, ఇది కురాన్ లాంటి మత పుస్తకమా అని ప్రశ్నించింది. అవును, కాని బైబిలు ఇతర మత పుస్తకాల కంటే బిన్నమైనది, ఎందుకంటే నిరీక్షణ, సహవాసం, క్షమాపణ గుర్చిన దేవుని ప్రణాలికలను మాట్లాడేది ఈ పుస్తకం ఒక్కటి మాత్రమే. యేసు క్రీస్తును నమ్మడం ద్వారా ఇవన్ని ఎలా సాధ్యమో ఈ పస్తకం ఒక్కటి మాత్రమే వివరిస్తుంది.

నేను యేసు గురించి విన్నాను అని సుసన్న చెప్పింది. నాలో పొరపాట్లు ఉన్నాయని నాకు తెలుసు, కాని నేను ఒక మంచి వ్యక్తిగా, నా భర్తకు ఒక మంచి భార్యగా, ఒక మంచి టీచ్చర్ గా ఉండడానికి ప్రయత్నిస్తాను. నేను ఒక మంచి మతపరమైన వ్యక్తిగా ఎప్పుడూ లేను.

నర్సు నవ్వుతూ ఇలా అంది, "సూసన్నా! మతపరమైన వారిని దేవుడు రక్షించడు గాని తనను తాను రక్షించుకోలేను అనుకొనే వారిని రక్షిస్తాడు.

ఆమె సుసన్నకీ క్లుప్తంగా దేవుడు సృష్టిని ఎల చేశాడు, మొదటి మానవుడైన ఆదాము దేవుని అయ్యి లోకములోనికి పాపమును ఎలా తీసుకొని వచ్చాడో వివరించింది. నీవు అవిదేయుడవైతే చనిపోతావని దేవుడు ఆదాముతో చెప్పాడు, కాని దేవుడు ఆదామును ప్రేమించాడు, కాబట్టి ఆదామును బ్రతకనిచ్చాడు, ఆదాము వలే మానవులందరు బలహీలును పాపులైనప్పటికి దేవుడు వారిని క్షమించాడు. మనము పాపులమైతే మనమింకా ఇక్కడెందుకున్నాము అని సుసన్న అడిగింది.

అందుకు నర్సుగారు బైబిలులోని ఒక మాట చూపించారు యోహాను 3:16 "దేవుడు లోకమును ఎంతో ప్రేమంచెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను"

ఆ వచనమర్ధమేమిటంటే మన స్థానములో దేవుని కుమారుడైన యేసు క్రీస్తు మరణించాడు అని నర్సు వివరించింది. రెండు వేల సంవత్సరాల క్రితం దేవుడు ఒక దుష్టునికి యేసును చంపడానికి అనుమతినిచ్చి గొప్ప బలిని అర్పించాడు. తరువాత దేవుడు యేసును మరణము నుండి బ్రతికించాడు. నువ్వు యేసును విశ్వసిస్తే ఆయన మరణముద్వారా నీ పాపాలన్నిటిని తీసివేస్తాడు. యేసును లేపబడిన విదంగా, ఒకరోజున నీవు కూడా మరణం నుండి లేపబడతావు.

ఇది నమ్మడానికి సుసన్నకి చాల మంచిగా అనిపించింది, అది అద్భుతంగా ఉనన్నదున దాని గురించి చాలా రోజులు ఆలోచించింది.

తన నోటిలోని ఎర్రని గాయం అలానే ఉంది, దాని గురించి ఆందోళన చెందుతునన్నదు వలన ఒక వారం తరువాత, నర్సు దగ్గరకు వెల్లింది.

సుసన్నా!, బహుశా నువ్వు దంత వైద్యని సంప్రదించుట మంచిది ఎందుకంటే ఈ గాయం ఎందుకు మానడంలేదో నాకు అర్థం కావడం లేదు. నేను ఊహించిన గాయం కాదు అలా అయితే ఇది ఇప్పటికల్లా తగ్గి ఉండేది.

సుసన్న వెల్లేముందు నర్సు ఇలా చెప్పింది "అవును, మనం చర్చింకున్న యేసు విషయం గురించి నువ్వేం ఆలోచించావ్? నీవింకా తెలుకోవాలంటే రేపు మా అపార్టుమెంటులో జరిగే సంఘ సహవాసానికి నీవు రావచ్చు.

సుసన్న నేనక్కడికి వస్తానని చెప్పింది, కాని నా నోటిలో వున్న సమస్యేంటో తెలుసుకోవాలంది. స్కూలు అయిపోయిన తరువాత దగ్గరలో ఉన్న దంత వైద్యశాలకు వెల్లి దంత వైద్యుని చేత చూయించుకుంది. ఆయన నీకేమన్న ఆరోగ్య సమస్యలున్నాయా? ఏమైనా మందులు వాడారా, పొగ త్రాగే అలవాటేమన్నా ఉందా, మీ నోటి గాయం ఎన్నిరోజులనుంచి ఉంది అని ప్రశ్నించాడు.

తరువాత దంత వైద్యుడు నర్సు గారు చెప్పింది నిజమే అని సుసన్నతో అన్నాడు నోటిలోని ఈ గాయం వేడివల్ల వచ్చిందికాదు గాని చాలారోజుల నుంచి అది ఉంది కాని నయం కావడంలేదు అని అన్నాడు.

ఇది రావడానికి హెర్పెస్ క్రిమితో పాటు అనేక కారణాలున్నాయని తను వివరించాడు. 40% మంది హెర్పెస్ క్రిమిని కలిగి ఉంటారు, కాని అది హని చేయదు, కొన్ని సందర్భానుసారంగా నోటిలోను, పెదాల మీద పొక్కేవిదంగా చేస్తాయి. కొంతమంది వీటిని, జ్వరం పొలుసులని, జలుబు బొబ్బలని పిలుస్తారు. ఇవి ఎక్కువ ఎండలో ఉండడం వలన, అనారోగ్యం వలన, వత్తిడి వలన వస్తాయి.

మరొక రకమైనవి అఫ్తోస్ పొలుసు లేదా కాన్కర్ పుండ్లు అనేవి, ఇవి చిన్నవి, పెదవి, పైన, చెంప మీద, నాలుక మీద వస్తాయి. సాదారణంగా ఒక వారం ఉండిపోతాయి. కారం ఎక్కువగా ఉండే పదార్థాలు తినడం వలన లేదా నోటి దురదవలన గాని వస్తాయి.

అతను మరొక సాదారణమైన కారణం గోంతులోని కొన్నిరకాల సమస్యల కారణం వలన కూడా గొంతులో గాయాలు కావచ్చు, ఇది కాండిడైయాస్ అనే సాదారణమైన క్రిమి కారణం వలన కూడా కావచ్చు. ఇవి సాదారణంగా తెల్లగా ఉంటాయి. నోటి చివరల్లో పగుల్లు రావడానికి ఇవి కారణమౌతాయి, కాని సుసన్న తనకలా ఎప్పుడు జరగలేదని చెప్పింది.

సుసన్న ఇప్పుడు నీకు చెప్పినవాటి కంటే మరికొన్ని తీవ్రమైన సమస్యలు ఉన్నాయి, వాటిని మనమిప్పుడు చర్చించుకుందాం అని డాక్టర్ చెప్పాడు.

కేన్సర్ ఉన్న, లేకున్నా, గాయం ఉన్న స్తానంలో కొంత పెరిగే అవకాశం ఉంది. ఆమెకు పొగత్రాగే అలవాటు లేనందున, లేదా పొగాకు లేదా వక్కపొడి నమలే అలవాటు లేనందున, ఆవిడ వయస్సు 28 సం అయి ఉండడం వలన మరయు తన కుటుంబంలో కూడా ఎవ్వరికి కేన్సర్ లేనందున తనకు కేన్సర్ వచ్చె అవకాసం తక్కువ, అయినప్పటికి తనకు కేన్సర్ ఉందో లేదో తెలుసుకోవాలి. ఎందుకంటే అది చాలా భయంకరమైనది.

దగ్గరలో ఉన్న యూనివర్సిటీలో పాతోలజీ అనే వైదంయ్ పొందుకోవాలని అతను ఆవిడకు చెప్పాడు, తరువాత వారం ఆమె అక్కడ ఉండేందుకు అనుమతి తీసుకున్నారు.

తన భర్త ఊరిలో లేనందువలన స్కూలు నర్సు ఆహ్వానించిన కూడికకు వెల్లలేదు కాని తరువాత రాత్రి వెల్లాలనుకుంది.

సహకరించేవారే ఉన్నారు గనుక, వారందరు ఒకరి యెడల ఒకరు కపటము లేని ప్రేమ చూపుచూ ఉన్నారు. అక్కడ ఉన్న క్రైస్తవులలో ఒకరు యేసు క్రీస్తు ఇచ్చిన రక్షణ కొరకు, ప్రేమ కొరకు, ఆశీర్వాదాలన్నిటి కొరకు, దేవునికి కృతజ్ఞతా ప్రార్ధనలు చేశారు.

తరువాత గత వారం వారి జీవితాలలో దేవుడు చేసిన కార్యాలను సాక్ష్యాలు కథల రూపంలో తెలియ జేశారు
వారు బైబిలు గ్రందంలోని కొన్ని లేఖనాలు చదివారు:

"మీరు విశ్వాసముద్వారా కృప చేతనే రక్షించబడియున్నారు. ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే. (అపో 2:8). సంఘము అనే దేహానికి క్రీస్తు సిరస్సని సూసన్న నేర్చుకుంది, సంగము అను దేహమునకు ఆయనే సిరస్సు (కొలస్సి 1:18). మాత్రమే గాక క్రీస్తు మరలా భూమి మీదకు వస్తాడని, తన సంఘమంతటిని ఏకము చేస్తాడని కూడ నేర్చుకుంది.

మనకు జీవమైయున్న క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీరును ఆయనతో కూడ మహిమయందు ప్రత్యక్షపరచబడుదురు. (కొలస్సి 3:4). సహవాసములోని ఒక వ్యక్తి లేచి వాక్యాన్ని అందరికి వివరించారు, మనము దేవుని ప్రజలము, మనది పరలోక పౌరసత్వం, మనము మహా దేవుడును మన రక్షకుడైన మహిమయొక్క గొప్ప నిరీక్షణకొరకు ఎదురుచూచుచున్నాము (తీతుకు 2:13). మరొక వ్యక్తి సుసన్నతో ఈ విదంగా వివరించారు యేసు క్రీస్తుల వారిని తమ ప్రభువుగాను రక్షకునిగాను అంగీకరించినప్పుడు, క్రీస్తులో ఉన్న ఆత్మను అతనికి లేదా ఆమెకు అనుగ్రహించబడుతుంది.

ఆ సమయంలో సుసన్న నేను కూడా ఈ పరిస్తితిలో ఉన్నానని గ్రహించింది. బహుశా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని డాక్టర్ చెప్పిన మాటల గురించి ఆలోచించడం మొదలు పెట్టింది. తను ఎంత భయయ పడుతుందో ఆ సహవాసంలో ఉన్నవారికి చెబుతూ ఉండగా తనకు కన్నీరు వచ్చాయి. వారందరు ఆవిడ దగ్గరకు వచ్చి, కొంతమంది తన బుజాలపై చేతులు ఉంచి, శాంతిని, స్వస్థతను, అనుకూలతను ప్రభువు తనకివ్వాలని ప్రార్ధన చేశారు. డాక్టర్ గారు తనును స్వస్థ పరచగలగాలని, తన శోదనలో తనకు క్రీస్తు సన్నిది అనుభవించాలని కూడా ప్రార్ధన చేశారు.
తరువాత వారం సుసన్న పాతోలజీ వైదంy చేసే వైద్యుని దగ్గరకు వెల్లంది. తన నోటలో ఉన్న ఎర్రని పుండు అలానే ఉంది. పాతాలజీ వైదంy చేసే వైద్యుడు సుసన్న నిన్ను కొన్ని వ్యక్తిగత ప్రశ్నలు అడగాలని అన్నారు. శృంగారం వలన కూడా ఈ రకమైన నోట్లో పుండ్లు వచ్చేదానికి అవకాశం ఉంది. డాక్టర్ సుసన్న సమాదానం ఇస్తుందేమో అని మౌనంగా ఉండి పోయాడు. నాకు వివాహమైంది, నాకు ఒక భర్త మాత్రమే ఉన్నాడు, మేమిద్దరం ఐదు సంవత్సరాలనుంచి జీవిస్తున్నాం. నీ భర్త గురించి ఎంటి అని డాక్టర్ గారు అడిగారు. తనేమైనా ఇతరులతో లైంగికంగా కలిసే అవకాశం ఉందా.
ఇది సుసన్నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. తన భర్త ఇతరులతో లైంగికంగ కలిసి ఉంటాడని ఆమె ఎప్పుడు అనుకోలేదు.  కొంతమంది ఇతర పురుషులకు అటువంటి అలవాటు ఉందని విన్నాను కాని నా భర్త పనిమీద వేరే ప్రాంతానికి ప్రయాణం చేసేటప్పుడు నమ్మకంగా ఉంటాడని అనుకునేది. పాతాలొజీ డాక్టర్ గారు గాయం దగ్గర ఉన్న కొంత నీరు, రక్తం తీసుకొని పరీక్షలు చేశారు.  కొన్ని వారాల తరువాత, డాక్టర్ గారు సుసన్నని కలిసి తన ఆఫీసుకి రమ్మని చెప్పాడు. మంచి వార్తేంటంటే ఇది క్యాన్సర్ కాదు, అని అతను చెప్పాడు, కాని ఇది సిఫిలిస్ అనే వ్యాది ఇది లైంగిక సంబందం ద్వారా వస్తుంది. కాని దీనిని నయంచేయవచ్చు.
నోటిలోని ఈ సమస్యలు లైంగిక సంభందాల వలన సిఫిలిస్ వంటి వ్యాదులు కలుగుతాయి. అత్యంత దారుణమైనది హెచ్.ఐ.వి/ఎఇడ్స్, ఇది కపొసిస్ స్కార్కొమ, ఇటువంటి నోటి సమస్యలు, నాలుక మీద వెంట్రుకలు, కురుపులు, మొటిమలు, పులిపురులు వంటి రక రకాల వ్యాదులను కలిగిస్తుంది. హెచ్ఐవి వ్యాది గ్రస్తునికి నోటిలో పుల్లు వచ్చేసరికి ఆరోగంy బాగా క్షీణిస్తుంది. ఎక్కువగా దంత వైద్యుడు వీటిని కనిపెడతాడు.
సుసన్న నెమ్మదిగా తన భర్త పని మీద బయటకు వెల్లినపుడు వేశ్యలతో గడుపుతాడని తెలుసుకుంది. అనేక రకాల లైంగిక సంబందం వలన వచ్చే సిఫిలిస్, హెచ్.ఐ.వి వంటి వ్యాదులు ఈ రకంగా వ్యాపిస్తాయి.
సుసన్న చికిత్స పొందుతూ తన ఆరోగంy చక్కపడుతుంది. కాని తన వివాహ జీవితం సమస్యలో పడింది. తన భర్త విడిచి పెట్టాడు హఠాత్తుగా తన జీవితం తల్లక్రిందులైంది.
సుసన్న క్రైస్తవ కూటాలను కలిగి ఉండడానికి వందనాలు తెలియజేసుకుంటూ మరలా జరగబోయే వారం కూడికల కొరకు ఎదురుచూస్తూ ఉంది. ఆమెకు తీవ్ర నిరాశ మరియు సంక్షోభం ఉన్నప్పటికీ, ఆమెను దేవుడు దర్శిస్తున్నట్లు, దేవుని సన్నిదిని అనుభవించింది. ఆమెలో పరిశుద్ధాత్మ పనిచేస్తున్నట్లు ఆమె తెలుసుకుంది.
సహవాసములోని అందరు ఆమెకు సహాయంచేస్తున్నట్లనిపించింది, కొంతమంది ఆమెను దర్శించి ఆహ్వానించారు. కాని ఆమె కూడికలో ఉన్నప్పుడు దేవుని ప్రజలతో నేను ఉండడానికి తగిన దానను కాను అపవిత్రురాలను అని బావించింది. తరువాత ఒక రాత్రి, లూకా లోని ఒక పాఠ్యబాగము చదివారు పాపులతో ఉనంన్దుకు యేసును విమర్శించినప్పుడు, యేసు ఇలా సమాదానం చెప్పాడు "ఆరోగంyగా ఉన్నవారికి వైద్యుడు అవసరం లేదుగాని రోగికి అవసరం అని చెప్పాడు" లూకా 5:31)
సుసన్న ప్రభువు ఆమెతో మాట్లాడాడని గ్రహించింది.  తను ఆ రాత్రి క్రీస్తుని రక్షకునిగా అంగీకిరించింది, ఆ రోజునుండి తను ఆత్మీయతలో ఆరోగంyగా జీవించింది.